


మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

శుక్రవారం 26 - సెప్టెంబర్ - 2025 ఎడిటర్ : కంచర్ల అచ్యుత రావు

ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం


# ఆదర్శ్ డిగ్రీ కాలేజీలో నేడు జాబ్ మేళా

**పెందుర్తి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** పెందుర్తి ఆదర్శ్ డిగ్రీ కాలేజీలో నిర్మాణ్ వారి సౌలభ్యంతో సెప్టెంబర్ 26 న ఉదయం 9:30 జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.ఈ ఫ్లోరా తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో ఉద్యోగాల ఎంపిక కోసం ఎకోమా, టాటా ఎలక్ట్రానిక్స్, సచిన్డీర్ ఎలక్ట్రానిక్స్, సదర్లాండ్, కాన్సెంట్రిక్స్ ఐటీ, జయబేరి, ప్రీమియర్, ఏసీఎన్ ఇన్ఫోటెక్, రాయల్ ఎన్ఫీల్డ్, కంపెనీ వారు ప్రొడక్షన్, ఇతర డిపార్ట్మెంట్లో ఉద్యోగాల కోసం ఆదర్శ్ డిగ్రీ కాలేజ్ లో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు.

గ్రాడ్యుయేషన్, డిప్లొమా, ఇంటర్మీడియట్, ఐటీఐ పూర్తయిన, చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, నిరుద్యోగ యువత ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవచ్చని వయస్సు 18 నుండి 28 సం ఉండాలని సూచించారు. వేతనాలు ఏడాదికి 2.5 నుండి 3.5 లక్షలు ఉంటుందని తెలిపారు. విశాఖపట్నం, హైదరాబాద్, చెన్నైలలో పనిచేయాల్సి వుంటుందని ఈ సువర్ణ అవకాశాన్ని ఆసక్తి కలిగిన నిరుద్యోగులు అందరూ ఉపయోగించు కోవాలని, ఈ డ్రైవ్ కు నిరుద్యోగులు రెజ్యూమ్, ఫొటో తో సెప్టెంబర్ 26 ఉదయం 9:30 కి ఆదర్శ్ డిగ్రీ కాలేజీలో హాజరు అవ్వాలని కళాశాల సెక్రటరీ టి.థియోఫిలాస్ తెలియజేశారు.






# ప్రతి విద్యార్థి స్వయం శక్తిపై ఎదగాలి : ఎంపీ శ్రీ భరత్




**విశాఖపట్నం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** ప్రతి విద్యార్థి ఉన్నతవిద్య పూర్తి అయ్యేసరికి వారి సొంత కాళ్లపై వారు నిలబడే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని విశాఖ పార్లమెంటు సభ్యులు శ్రీభరత్ సూచించారు. గురువారం ఎన్ఏడి సమీపంలో గల మహతి డిగ్రీ కాలేజీలో ఆ కాలేజీ విద్యార్థులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ కాలేజీలో క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ ద్వారా మహతి కాలేజీ వాళ్ళు అందిస్తున్న ఏ ఐ ఎండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ఫర్ క్లైమేట్ చేంజ్ కోర్సు గురించి విద్యార్థులు యొక్క అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు యొక్క తల్లిదండ్రులు వారు కష్టపడిన పిల్లలకు మంచి భవిష్యత్తులో ఇవ్వాలని ఆశిస్తారని, మంచి కళాశాలలో మరింత ఉన్నత చదువులు అభ్యసిస్తే ఉన్నత ఉద్యోగాలు వస్తాయని ఉద్దేశంతో తల్లిదండ్రులు మంచి కళాశాలలో చేర్పిస్తున్నారని,విద్యార్థులు ఈ విషయాన్ని గుర్తించి వచ్చిన ఈ మంచి అవకాశాన్ని చేసుకుని మీ ఉన్నత విద్య పూర్తయ్యేసరికి మంచి ఉద్యోగాలు పొందే స్థాయికి ఎదగాలని ఆ విధంగా ప్రతి ఒక్కరు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఈ మహతి కాలేజ్ అనుబంధంగా ఏర్పాటుచేసిన క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ ద్వారా క్లైమేట్ చేంజ్ పై ఏఐ అండ్ మిషన్ లెర్నింగ్ కోర్సులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ప్రతి ఒక్కరు ఆ కోర్సు చదవడం ద్వారా మంచి ఉద్యోగ అవకాశాలు కూడా వచ్చే అవకాశం ఉన్నాయని ఆయన తెలియజేశారు. విద్యార్థులకు పార్ట్ టైం జాబ్స్ చేసుకోవడానికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మహతి డిగ్రీ కాలేజ్ చైర్మన్ జిఎల్ఎన్ రాజు, ప్రిన్సిపల్ మధుసూదన రావు, క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ సీఈవో ప్రతాప్ రాజు తదితరులు పాల్గొన్నారు











# ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు రివార్డులు

## సీపీ చేతులు మీదుగా అవార్డులు అందుకున్న సిబ్బంది

**విశాఖపట్నం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** సిబ్బంది సంక్షేమంతో పాటుగా వారు అందించిన సేవలకు గాను తగిన ప్రతిభను గుర్తించి విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి వారికి రివార్డులను ప్రకటించారు. ఈమేరకు గురువారం 113 మందికి వాటిని అందచేసారు. హెూంగార్డు స్థాయి నుంచి సిఐ స్థాయి అధికారుల వరకూ గత నెల్లో ఉత్తమ ప్రతిభక నబరిచిన వారికి ఈరివార్డులను



అందచేసారు. గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ నగరం గుండా రవాణా అవుతున్న గంజాయిని సీజ్ చేసిన పలు కేసులలో, చోరీ కాబడిన సొత్తు,ఇతర వస్తువులను రికవరీ చేసి, నిందితులను అరెస్టు చేసిన పలు కేసులలో, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పేరుమోసిన నేరస్తులను అరెస్ట చేయడంలో ముఖ్యపాత్ర పోషించిన కేసులో, సైబర్ క్రైమ్ కేసులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 113 మందికి రివార్డులు ప్రకటించారు. మరింత చురుగ్గా పనిచేయాలనే ఉద్దేశ్యంతోనే వీరిని ఎంపిక చేయడం జరిగిందన్నారు.







# కేజీహెచ్ లో సీబీఐ సోదాలు

**- రీతూసాహూ కేసులో డాక్టర్లను ప్రశ్నించిన అధికారులు**
**- మరణ ధ్రువీకరణపతరం జూనియర్ డాక్టర్ ఎలా ఇస్తారని ప్రశ్న**

**విశాఖపట్నం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** పశ్చిమబెంగాల్ కుచెందిన రీతూ సాహూ అనుమానస్పద మృతి కేసులో సీబీఐ దూకుడు పెంచింది. విశాఖ ఫోర్త్ టౌన్లో నమోదైన కేసుగా అప్పట్లో సంచలనం రేపింది. తనకూతురిది అనుమానస్పద మృతికాదని హత్యేనని అప్పట్లో రీతూ తల్లిదండ్రులు ఆరోపిస్తూ ఏపీ, వెస్ట్ బెంగాల్ సీఎంలకు లిఖితపూరిత ఫిర్యాదులిచ్చారు. తరువాత ఈకేసును సీబీఐకి అప్పగించారు. ఈక్రమంలో గురువారం సీబీఐ అధికారులు కేజీహెచ్ లో సోదాలు నిర్వహించారు. రీతూసాహూ మరణంపై ప్రశ్నల వర్షం కురింపించారు. ఆరుగురు వైద్యులు ఇచ్చిన తప్పుడు నివేదికపై మరణధ్రువీకరణ పత్రంపై ఎలాఇస్తారని ప్రశ్నించినట్టు తెలిసింది. డీసీఎస్, ఆర్ ఎంఓ ఇవ్వాల్సిన రిపోర్ట్ ను జూనియర్ డాక్టర్ ఎలా ఇస్తారని వైద్యులను అడిగారు. అప్పటి సూపరెంటెండెంట్ పేషీలో ఉన్న జూనియర్ డాక్టర్ మరణధ్రువీకరణ పత్రం పై ఎలా సంతకం చేస్తారంటూ ప్రశ్నించారు. అలాగే ప్రాథమికవైద్యం అందించిన ఆసుపత్రిని ఎందుకు తనిఖీ చేయలేదని ప్రశ్నించారు. రీతూసాహూ పోస్ట్ మార్టం నివేదికను సీబీఐ అధికారులు పరిశీలించినట్టు తెలిసింది.



# విశాఖ కలెక్టరేట్ లో స్వచ్ఛతహీ కార్యక్రమం

**- కలెక్టర్ సహా పాల్గొన్న అన్నివిభాగాల ఉద్యోగులు**

**విశాఖపట్నం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** స్వచ్ఛోత్సవ్ లో భాగంగా పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాథ్ పేరుతో గురువారం నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం కలెక్టరేట్ లో నిర్వహించారు. ఇందులోబాగంగా కలెక్టరేట్ పరిసరాలతోపాటు



చుట్టుపక్కల ఆవరణాలను అధికారులు పరిశుభ్రం చేసారు. కలెక్టర్ హరింధిర ప్రసాద్ తో పాటు అన్నివిభాగాల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు. ఈసంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనం ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసుకోవాలన్నారు. సంస్థలు, వ్యవస్థలు క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలంటే ఉద్యుగులందరూ భాగస్వామ్యమై చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో భవానీ శంకర్ తో పాటు అన్నివిభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# కంచరపాలెంలో నేడు జాబ్ మేళా



**విశాఖపట్నం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** విశాఖ సిటీ కంచరపాలెంలోని ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ కార్యాలయంలో శుక్రవారం జాబ్ మేళా జరగనుందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి టి.చాముండేశ్వరరావు ఓ ప్రకటన విడుదల చేశారు. 900కు పైగా ఖాళీలు భర్తీ చేస్తామన్నారు. 10వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదివిన వారు అర్హులు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

# ఏయూలో బీఎడ్ విద్యార్థి మృతి

**- ఏయూ డిస్పెన్సరీ అంబులెన్స్ లో పరికరాలు లేవు**
**- డిస్పెన్సరీలో మందులు ఉండవు**
**- ఆందోళనకు దిగిన విద్యార్థులు, వీసీ రాజీనామా చేయాలని డిమాండ్**

**విశాఖపట్నం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** ఏయూలో శాతవాహన వసతి గృహంలో ఉంటున్న బీఎడ్ విద్యార్థి వి. వెంకట సాయి మణికంఠ గురువారం ఉదయం గుండెపోటుతో మరణించాడు. ఉదయం తన గదిలో ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయాడు. గమనించిన తోటి విద్యార్థులు ఆయనను పైకి లేపారు. తనకు ఆక్సిజన్ అందటం లేదని వెంటనే ఆక్సిజన్ అందించాలని వెంకట సాయి కోరినట్లు విద్యార్థులు చెప్పారు. ఏయూ డిస్పెన్సరీకి ఫోన్ చేయగా అంబులెన్స్ వచ్చిందని అయితే అంబులెన్స్‌లో ఆక్సిజన్ లేదని డ్రైవర్ తప్ప ఇతర




సిబ్బంది ఎవరూ లేరన్నారు. వెంకటసాయిని అదే అంబులెన్సులో కేజీహెచ్‌కి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై విద్యార్థులు ధర్నా చేపట్టారు. డిస్పెన్సరీలో మందులు లేవని, సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ పరిణామాలపై బాధ్యత వహిస్తూ వీసీ జీపీ రాజశేఖర్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ తక్షణమే రాజీనామా చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

# ధాన్యలక్ష్మిగా కనకమహాలక్ష్మి అమ్మవారు

## లడ్డూలతో ప్రత్యేక అలంకరణ

**- నేడు ధైర్యలక్ష్మిగా భక్తులకు ముందుకు రానున్న అమ్మవారు..పోటెత్తిన భక్తులు**

**విశాఖపట్నం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** నగరపరిధి బురుజుపేటలో వెలసిన శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నాలుగోరోజు అమ్మవారిని ప్రత్యేక లడ్డూలతో అలంకరించి భక్తుకలు దర్శనభాగ్యం కల్పించారు. నాలుగవ రోజు అమ్మవారు ధాన్యలక్ష్మి అమ్మవారి అలంకరణ లో భక్తులకు దర్శన మిచ్చారు. ధాన్యలక్ష్మి అమ్మవారి అలంకరణకు గాను నగర వాస్తవ్యులు ఎస్. రామరవీంద్ర రూ.75వేలు విరాళంగా సమర్పించారు. భక్తలుకు ఆలయ అర్చకులు సాంప్రదాయప్రకారం పూజలు నిర్వహించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహనాధికారి కె.శోభారాణి,



సహాయ కార్య నిర్వహనాధికారి ఆనంద్ కుమార్, ఉపకార్య నిర్వాహక ఇంజనీరు సి.హెచ్.వి.రమణ, సహాయ కార్య నిర్వహణాదికార్లు ఎన్. ఆనంద్, రాజేంద్ర కుమార్, వేదపండితులు, అర్చకులు పాల్గొన్నారు. శుక్రవారం తులసీదళములతో "శ్రీ ధైర్యలక్ష్మీ" అలంకారములో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు.





# చినముషిడివాడలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్



**పెందుర్తి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** జీవిఎంసీ 97వ వార్డు చిన్నముషిడివాడ పరిధిలో గల ,అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో, సెంట్రల్ గవర్నమెంట్ స్త్రీల ఆరోగ్యరీత్యా చేపట్టిన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, జీవిఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు సేనాపతి వసంత శంకర్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్త్రీలను ఉద్దేశించి మాట్లాడుతూ స్త్రీలలో ఉద్భవిస్తున్న క్యాన్సర్, క్షయ వ్యాధి ,షుగర్ ,బీ పి వంటి సమస్యలపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు పాల్గొని మహిళలకు పలు ఆరోగ్యసమస్యలకు పరిష్కారమార్గాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు సేనాపతి శంకర్రావు, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు అవగడ్డ అప్పలనాయుడు , యు పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ హనీషా, సాయి కృష్ణ ,ప్రవీణ్ కుమార్ , తోటి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసీలను జల సమాధి చేయాలని చూస్తే ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవు



**పాచిపెంట ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణం పేరిట గిరిజనులను జల సమాధి చేయాలని చూస్తూ ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండదని ఆదివాసి జాతీయ మంచ్ ఉపాధ్యక్షులు పి.అప్పలనర్స, సిపిఎం మన్యం జిల్లా కార్యదర్శి కె.గంగునాయుడు హెచ్చరించారు. మన్యం జిల్లా పాచిపెంట మండలం పరిధిలో సదాబి, తంగలం, గరిసెగుడ్డి, మూటకూడు పంచాయల్లోని సుమారు 25 గ్రామాల పరిధిలో హైడ్రో పవర్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిన నేపథ్యంలో గురువారం సతాభిలో పోరాట కమిటీ నాయకులు పి.పండు అధ్యక్షతన గిరిజనులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగంలో ఆదివాసులకు అడవులు, భూములు, నీటి వనరులపై రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులు కల్పించారని తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల జల సమాధి చేసేలా హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మించేందుకు జీవో నెంబర్ 51 జారీ చేసిందని తెలిపారు. ఈ జీవో ఆధారంగా చింతపల్లి, కొయ్యూరు, జికె వీధి, హుకుంపేట, అరకు వ్యాలీ, అనంతగిరి, పాచిపెంట మండలాల్లో 9వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం, కార్పొరేట్, ప్రైవేటు కంపెనీలకు, సుమారు పదివేల ఎకరాల అటవీ, వ్యవసాయ భూములను మోడీ, చంద్రబాబు ప్రభుత్వం కేటాయించిందని వివరించారు. 250 గ్రామాల్లో 50వేల మంది ఆదివాసీలు పండించే కాఫీ, మిరియాలు తదితర అటవీ ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తులన్నీ జల సమాధి కాబోతున్నాయని తెలిపారు. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆదివాసీ గిరిజన సంఘం అంగీకరించబోదని, గిరిజన ప్రజానీకాన్ని కదిలించి రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని హెచ్చరించారు. ఇప్పటికే ఆదివాసుల అరణ్య గర్జన సభ పేరుతో సెప్టెంబర్ 22న సీలేరులో జీపుయాత్ర ప్రారంభించామని, ఏజెన్సీవ్యాప్తంగా ఏడు రోజులపాటు పర్యటన చేసి 400 కిలోమీటర్ల మేర గ్రామాలను సందర్శిస్తూ ఈనెల 27న అరణ్య గర్జన సభ పేరుతో హుకుంపేట మండలం బూర్జ పంచాయతీ, మజ్జి వలసలో సభ నిర్వహిస్తున్నామని, గిరిజన ప్రాంత ప్రజానీకం పాల్గొనాలని పిలుపునిచ్చారు. సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం పాల్గొంటారని తెలిపారు. తంగలం, గరిసి గుడ్డి, సతాబి సర్పంచులు ఎస్.అప్పన్న, ముఖి ఆనంద్, శిల్పజని రామయ్య, ఎంపిటిసి ప్రతినిధి చదల రాజు, పీసా కమిటీ సభ్యులు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకతీతంగా ఈ ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం ముందుకు వెళితే గిరిజన ప్రజానీకంతో ఎంతటి పోరాటానికైనా వెనుకాడబోమని తెలిపారు. గిరిజన నాయకులు లింగమూర్తి, మార్కెట్ కమిటీ సభ్యులు ఇ.ఆనంద్, సుబ్రహ్మణ్యం, శ్రీరామ్, జె.రామయ్య, గిరిజన నాయకులు సత్యనారాయణ, సిపిఎం పాచిపెంట మండల కార్యదర్శి కె.ఈశ్వరరావు, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.అప్పారావు, అల్లూరు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు పడాల్, బాలదేవ, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్వై నాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం.శ్రీను, కోరాడ ఈశ్వరరావు, రామయ్య, అప్పలస్వామి రామస్వామి, అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.




## దక్షిణ కొరియాలో ఎల్‌జి పాలిమర్స్ బాధితులు

**విశాఖ ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** విశాఖలోని ఎల్‌జి పాలిమర్స్ బాధితులు తమ నిరసన తెలిపేందుకు దక్షిణ కొరియాకు తరలివెళ్లారు. 2020 మే 7న విశాఖలోని ఎల్‌జి పాలిమర్స్ స్టైరెన్ గ్యాస్ లీకేజీ ఘటనలో 12 మంది మృతి చెందగా అనేక మంది అనారోగ్యాలతో నేటికీ బాధపడుతున్నారు. ఇప్పటికీ ఆర్ఆర్ వెంకటాపురం గ్రామ ప్రజలు తీవ్ర వేదనకు గురవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎల్‌జి పాలిమర్స్ గ్యాస్ లీకేజీ బాధితులు ఇటీవల దక్షిణ కొరియాలో గల ఆ సంస్థ ప్రధాన కార్యాలయం ఎల్‌జి కెమ్ వద్ద నిరసన తెలిపేందుకు వెళ్లారు. ఈ నెల 24న దీనికి సంబంధించిన సింపోజియం అక్కడి సియోల్ నేషనల్ యూనివర్శిటీలో జరగ్గా బాధితులు పలువురు పాల్గని తమకు న్యాయం కావాలంటూ గళం వినిపించారు. రెండేళ్ల క్రితం కొరియన్ ఎంబసీ వద్ద, బ్యాంకాక్‌లోనూ వెంకటాద్రి గార్డెన్ నుంచి ఎల్‌జి పాలిమర్స్ బాధితులు నిరసనలు తెలిపారు. ఐదేళ్లుగా ఎల్‌జి పాలిమర్స్ బాధితుల పక్షాన నిలబడి ప్రపంచంలోని 11 దేశాలను ఏకం చేసిన కొరియన్ ఎన్‌జిఒ సంస్థ ఎన్‌రో గ్రూప్ ఈ చొరవ తీసుకుని ప్రతి ఏటా సౌత్ కొరియా హెడ్‌క్వార్టర్స్‌లో ఆందోళనలు చేపడుతోంది. ఈ ఏడాది వెంకటాద్రి గార్డెన్స్ నుంచి దక్షిణ కొరియా సింపోజియంలో పాల్గనేందుకు బాధితుల తరుపున ఆహ్వానం అందుకున్న వారిలో బిటివి.సత్యనారాయణ, గేదెల శ్రీనివాసరావు, సాయి సుష్మిత, కన్నాజీ, కిరణ్, చంద్ర, లావ్య తదితరులున్నారు. ఎల్‌జి పాలిమర్స్ బాధితుల తరపున పోరాడుతున్న, గతంలో భోపాల్ విపత్తులోనూ బాధితులకు అండగా నిలిచి వివిధ కార్యక్రమాలను అంతర్జాతీయ స్థాయిలో చేపడుతున్న చో యెయాంగ్ నాయకత్వంలో కొరియాలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలో కొరియన్ ఎల్‌జి కెమ్ వద్ద ఈ బృందం ఆందోళన కూడా చేపట్టనుందని తెలుస్తోంది. పరిశ్రమల ప్రమాదాల బాధితుల హక్కుల కోసం నెట్‌వర్క్ ఏర్పాటు చేసి వారి ఆరోగ్య సమస్యలు, పర్యావరణ హితంగా జీవించే హక్కుల కోసం చో యెయాంగ్ పోరాడుతున్నారు. విశాఖలో వాటర్ ప్యూరిఫై ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు కృషి చేశారు. ఎల్‌జి బాధితుల పక్షాన ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి ప్రతి బాధిత కుటుంబానికి రూ.3.50 లక్షలు కనీసంగా అందేలా చూశారు. వెంకటాపురంలో ఆసుపత్రి, వైద్య సదుపాయాల కోసం కృషి చేస్తున్నారు.

# సైబర్ నేరాల ఛేదనకు చర్యలు : డిఐజి



**విజయనగరం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** సైబర్ నేరాలను ఛేదించేందుకు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు విశాఖ రేంజ్ డిఐజి గోపీనాధ్ జెట్టీ ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా విజయనగరం రూరల్ సర్కిల్ కార్యాలయం, మహిళా పోలీసు స్టేషను, ట్రాఫిక్ పోలీసు స్టేషను సందర్శించి, ఆయా పోలీసు స్టేషన్లు, సర్కిల్ ఆఫీసులకు సంబంధించిన రికార్డులు, సిడి ఫైల్స్‌ను తనిఖీ చేశారు. రూరల్ సర్కిల్ ఆఫీసు పరిధిలోని విజయనగరం రూరల్, గంట్యాడ పోలీసు స్టేషన్లులో పరిష్కారం కాకుండా ఉన్న సైబరు కేసులు, గంజాయి కేసులను త్వరితగతిన చేధించి, నిందితులను అరెస్టు చేయాలని ఆదేశించారు. మహిళల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. బాలికలపై జరుగుతున్న లైంగిక అఘాయిత్యాల్లో నిందితులు శిక్షింపబడే విధంగా, త్వరితగతిన ప్రాసిక్యూషను పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎంవి నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు ఈ-చలానాలు విధించాలన్నారు. మైనర్లుకు వాహనాలు ఇవ్వడం కూడా నేరమన్న విషయాన్ని వాహన యజమానులు, తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. మహిళా, ట్రాఫిక్ పోలీసు స్టేషన్లులోని రిసెప్షన్, ఇతరు గదులను పరిశీలించి, రికార్డులు, సీడీ ఫైల్స్ తనిఖీ చేసి, పోలీసు స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలపై సమీక్షించారు. నేరాలు నియంత్రణలో సాంకేతికతను విస్తృతంగా వినియోగించి నేరాలను అదుపు చేయాలన్నారు. అనంతరం, పోలీసు సిబ్బందితో డిఐజి మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డిఐజి వెంట ఎస్‌పి ఆర్.దామోదర్, అదనపుఎస్‌పి పి.సౌమ్యలత, డిఎస్‌పి ఆర్.గోవిందరావు, విజయనగరం రూరల్ సిఐ బి.లక్ష్మణరావు, ట్రాఫిక్ సిఐ సూరి నాయుడు, ఎస్‌బి సిఐ ఎ.వి.లీలారావు, పలువురు ఎస్ఐలు పాల్గొన్నారు. పైడితల్లమ్మ అమ్మవారి పండగ, విజయ నగరం ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని డిఐజి గోపీనాధ్ జట్టి ఆదేశించారు. ఎస్‌పి ఎ.ఆర్. దామోదర్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఇతర పోలీసు అధికారులతో కలిసి హుకుంపేట, పైడితల్లమ్మ దేవాలయం, క్యూ లైన్లు, దేవాలయం వెనుక భాగం, కమాండ్ కంట్రోల్ రూం, మూడు లాంతర్లు, గురజాడ అప్పారావు రోడ్డు, కోట జంక్షను ప్రాంతాలను, గుర్తించిన పాత భవనాలను స్వయంగా సందర్శించి, క్షేత్ర స్థాయిలో భద్రత ఏర్పాట్లును స్వయంగా పరిశీలించారు. అమ్మవారి పండగ, ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీసు బందోబస్తు, భద్రత ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. చైన్ స్నాచింగ్, ఈవ్ టీజింగు జరగకుండా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వారి వెంట డిఎస్‌పి ఆర్.గోవిందరావు, సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్‌విఆర్‌కె చౌదరి, టి.శ్రీనివాసరావు, బి.లక్ష్మణరావు, సూరి నాయుడు, దేవాదాయ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, పలువురు ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫార్మాసిస్టుల దినోత్సవం




**విజయనగరం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** ఫార్మసిస్టుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ అల్లు పద్మజ, డిఎంహెచ్‌ఓ ఎస్.జీవన రాణి, ఎపి ఎంఎస్ఐడిసి ఇఇ ఎన్.భారతి తెలిపారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం సందర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాల ఫార్మసిస్టుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ మందులు అందించడంలోనూ, వ్యాక్సిన్ నిల్వ చేయడంలోనూ ఫార్మసీస్టుల కీలకపాత్ర అన్నారు. రోగులకు ఔషధాలు అందించే సమయంలో ఫార్మసిస్టులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎపి ఫార్మసిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.సన్యాసినాయుడు మాట్లాడుతూ గ్రేడ్ వన్ ఫార్మసిస్టులో పోస్టులను మంజూరు చేయాలన్నారు. సమావేశంలో పలువురు ఫార్మసిస్టులను సన్మానించారు. కార్యక్రమంలో ఎపి ఫార్మసిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.గోపాలరావు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సంజీవరావు, రాష్ట్ర, జిల్లా నాయకులు ఆర్.సుబ్రహ్మణ్యం, బివిఎ ప్రసాద్, కె. అప్పల నాయుడు, కె.మల్లేశ్వరరావు, డి.మృత్యుంజయరావు, పి.సూరప్పడు, జె. బుచ్చిలింగం, వై.జోగారావు, జి.చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు మహారాజా కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫార్మస్యూటిక్స్ విభాగం ఆధ్వర్యంలో డిసల్యూషన్ స్టడీస్‌పై వర్క్‌షాప్ ఏర్పాటు చేశారు. పలువురు విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, విశాఖపట్నం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అన్నమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ప్రాయోగిక పరిజ్ఞానాన్ని అందించారు. ఎయు కాలేజ్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఫార్మసిస్ట్ డే ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రామయ్య, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఫార్మాసిస్టుల పాత్ర కీలకం బొబ్బిలి : ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో ఫార్మాసిస్టుల పాత్ర కీలకమని భాస్కర ఫార్మసీ కళాశాల కరస్పాండెంట్ తూముల భాస్కరరావు అన్నారు. పట్టణంలో గురువారం ప్రపంచ ఫార్మాసిస్టుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో ఫార్మాసిస్టులు కీలకంగా ఉన్నారన్నారు. ప్లాస్టిక్ వాడకం, దోమలు వల్ల వచ్చే అనారోగ్య సమస్యలపై నినాదాలు చేసి ప్రజలకు వగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.రాజేష్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# గర్భిణుల వసతి గృహాల సిబ్బందికి మంగళం



**పార్వతీపురం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** గిరిశిఖర గ్రామాలకు చెందిన గర్భిణుల వసతిగృహాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు మంగళం పాడాలని ఐటిడిఏ అధికారులు నిర్ణయించారు. నిధుల కొరత సాకుగా చూపి ఎనిమిదేళ్లుగా పనిచేస్తున్న ఎఎన్ఎంలు, స్వీపర్, డ్రైవర్లను విధులకు రావొద్దని అధికారులు చావుకబురు చల్లగా చెప్పేశారు. జిల్లాలోని మూడు వైటిసిల్లో గిరిజన గర్భిణుల వసతిగృహాలు నడుస్తున్నాయి. పార్వతీపురం ఐటిడిఏ పరిధిలో సాలూరు, గుమ్మలక్ష్మీపురం వైటిసిలో రెండు, సీతంపేట వైటిసిలో ఒకటి గర్భిణుల వసతిగృహాలు ఉన్నాయి. గిరిశిఖర గ్రామాలకు గర్భిణులు ప్రసవ సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఐటిడిఏ అధికారులు ఈ వసతిగృహాలకు రూపకల్పన చేశారు. పార్వతీపురం ఐటిడిఏ పరిధిలోని రెండు గర్భిణుల వసతిగృహాల్లో 23 మంది పని చేస్తున్నారు. దాదాపు ఎనిమిదేళ్లుగా చాలీచాలని జీతంతో, ఏడాదికోసారి వేతనం ఇచ్చినా భవిష్యత్తుపై ఆశతో పని చేస్తున్నారు. ఇప్పటి వరకు వీరికి 18 నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. సాలూరు గర్భిణుల వసతిగృహంలో 8 మంది ఎఎన్ఎంలు, స్వీపర్, డ్రైవర్ ఒక్కొక్కరు పని చేస్తున్నారు. గుమ్మలక్ష్మీపురం వసతిగృహంలో 9 మంది ఎఎన్ఎంలు, ముగ్గురు స్వీపర్లు, ఒక డ్రైవర్ పని చేస్తున్నారు. ఆరు నెలలకోసారి కూడా జీతాలు అందడం లేదు. పని చేస్తున్న వారిలో 50 శాతంపైగా నిరుపేద గిరిజన కుటుంబాలకు చెందిన వారే ఉన్నారు. మరో ఉద్యోగానికి వెళ్లలేక ఇదే జీవనాధారం అనుకుని అంకితభావంతో పని చేస్తున్న సిబ్బందికి ఐటిడిఏ అధికారులు చేదు కబురు చేరవేశారు. వీరిని నిలిపివేసి సమీపంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న సిబ్బందితో గిరిజన గర్భిణుల వసతిగృహాలు నడిపించాలనే యోచనలో అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది.ఎనిమిదేళ్లు గా వెట్టిచాకిరీ గత ఎనిమిదేళ్లుగా ప్రభుత్వాలు గిరిజన గర్భిణుల వసతిగృహాల్లో పని చేస్తున్న సిబ్బందితో వెట్టిచాకిరీ చేయించుకున్నాయి. చాలీచాలని జీతాలిచ్చినా వదులుకోలేక ఏదో ఒక రోజు మంచిరోజులు వస్తాయని పని చేస్తున్న వారి ఆశలపై అధికారులు నీళ్లు చల్లారు. గిరిజన సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పని చేయాల్సిన ఐటిడిఏ ఆ లక్ష్యానికి దూరంగా పని చేస్తున్న తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గర్భిణుల వసతిగృహాలు ఏర్పాటై ఎనిమిదేళ్లు దాటినా ఇంతవరకు వీటి నిర్వహణకు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు. ప్రభుత్వాలు సవతితల్లి ప్రేమనే కనబరిచాయి. ఇవి ప్రారంభమైన ఒకటి, రెండు సంవత్సరాల వరకు బాగా నడిచినా కాలక్రమేణా వీటి నిర్వహణ ఐటిడిఏ అధికారులకు కత్తిమీద సాములా తయారైంది. వీటి నిర్వహణకు అయ్యే ఖర్చును బడ్జెట్లో చూపించకపోవడమంటే ప్రభుత్వాలు గిరిజన సంక్షేమం పట్ల చిన్నచూపు చూడటమేనని గిరిజన సంఘాలు భావిస్తున్నాయి.ఆవిర్భావం వెనకపార్వతీపురం ఐటిడిఏ పరిధిలో మొదటిసారిగా గిరిజన గర్భిణుల వసతిగృహాలు ఆవిర్భవించాయి. గిరిశిఖర గ్రామాల గర్భిణులను డోలీమోతల్లో తీసుకుని రావడంలో ఎదురైన చేదు అనుభవాల నుంచే ఇవి తెరపైకి వచ్చాయి. 2017లో సాలూరు మండలంలోని సిరివర గిరిశిఖర గ్రామం నుంచి డోలీమోతలో ఓ గిరిజన గర్భిణిని ఆమె బంధువులు మైదాన ప్రాంతానికి తీసుకొచ్చే ప్రయత్నంలో ఆమె మార్గం మధ్యలో ప్రసవించింది. తర్వాత తల్లి బిడ్డలను పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా బిడ్డ మరణించింది. ఈ సంఘటన దేశ వ్యాప్తంగా చర్చనీయాంశం కావడంతో జాతీయ మానవ హక్కుల కమిషన్ తీవ్రంగా స్పందించింది. అప్పటి రాష్ట్ర ప్రభుత్వానికి, ఐటిడిఏ పిఒ లక్ష్మీషాకి నోటీసులు జారీ చేసింది. ఆ క్రమంలోనే ఐటిడిఏ పిఒ లక్ష్మీషా గర్భిణుల వసతిగృహాలకు రూపకల్పన చేశారు. గిరిశిఖర గ్రామాల గర్భిణులను ప్రసవానికి మూడు నెలల ముందుగా వసతిగృహాలకు తీసుకొచ్చి పౌష్టికాహారం, వైద్యం అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేశారు. ఐటిడిఎలోని ఇతర గ్రాంట్ నిధులను వీటి నిర్వహణ కోసం మళ్లించి ఆయన ఉన్నంత కాలం బాగా నడిపించారు. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత కొంత నిర్లక్ష్యానికి గురైనా ఐటిడిఏ అధికారులు ఏదో ఒక విధంగా నెట్టుకుంటూ వచ్చారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర తర్వాత ఈ వసతిగృహాల్లో పని చేస్తున్న సిబ్బందికి మంగళం పాడారు. మంత్రి జిల్లాలోనే%ా% సాక్షాత్తూ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి సొంత జిల్లాలోని గిరిజన గర్భిణుల వసతిగృహాల్లో పని చేస్తున్న సిబ్బందిని నిలిపివేయాలని అధికారులు నిర్ణయించడం చర్చనీయాంశమవు తోంది. సగానికి పైగా గిరిజన పేదలే ఈ వసతిగృహాల్లో పని చేస్తున్నారు. ఐటిడిఏ అధికారుల నిర్వాకంతో 23 మంది సిబ్బంది కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉంది. వసతిగృహాల సిబ్బందిని కొనసాగించాలి గిరిజన మహిళలకు ఎంతో ప్రయోజనకరమైన గిరిజన గర్భిణుల వసతిగృహాల నిర్వహణపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ జెఎసి జిల్లా కన్వీనర్ బివి రమణ, గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర జిల్లాల కార్యదర్శి పి.రంజిత్ కుమార్ విమర్శించారు. గురువారం వారు మీడియాతో మాట్లాడుతూ గర్భిణుల వసతిగృహాల నిర్వహణతో పార్వతీపురం ఐటిడిఎకి దేశ వ్యాప్త గుర్తింపు లభించిందని, యునెస్కో, నీతి ఆయోగ్ కూడా ప్రశంసలు అందించాయని గుర్తు చేశారు. అంతటి గుర్తింపు తెచ్చిన ఈ వసతి గృహాల సిబ్బందికి 40 నెలలుగా జీతాలు చెల్లించకపోవడం విచారకరమని తెలిపారు. కోట్లాది రూపాయల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను నిర్వహిస్తున్న ఐటిడిఎ.. ఈ సిబ్బందికి జీతాలు చెల్లించడం భారంగా భావించడం సమంజసం కాదని అన్నారు. కేవలం నెలకు నాలుగు లక్షల రూపాయలు నిర్వహణను భారంగా భావించి వారిని తొలగించేందుకు సిద్ధపడడం, జీతాలు చెల్లించేందుకు నిర్లక్ష్యం వహించడం సరైన విధానం కాదని తెలిపారు. వసతి గృహాల నిర్వహణపై సమగ్రమైన విధానాన్ని రూపొందించి, ఇందులో పనిచేస్తున్న వారికి బకాయి వేతనాలు చెల్లించాలని, సిబ్బందిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది కరణం త్రివేణి, అలమండ రాములమ్మ, దాసర దేవి, ఇ.నాగమణి, ఎన్.నందిని తదితరులు పాల్గొన్నారు.మోకాళ్లపై నిరసనగుమ్మలక్ష్మీపురం : గిరిజన గర్భిణులకు సేవలు అందిస్తున్న తాత్కాలిక ఆరోగ్య కార్యకర్తలను కొనసాగించాలని ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రొబ్బ లోవరాజు డిమాండ్ చేశారు. ఆరోగ్య కార్యకర్తలకు మద్దతుగా గిరిజన సంఘాల నాయకులు మోకాళ్లపై నిలబడి నిరసన చేపట్టారు. ఏడేళ్లుగా గిరిజన గర్భిణులకు సేవలు అందించడంతో ఒక్క శిశు మరణం కూడా సంభవించలేదని లోవరాజు చెప్పారు. 19 నెలలుగా వేతనాలు లేకపోయినా బాధ్యతతో పని చేస్తూ వస్తున్నారని అన్నారు. పెండింగ్ బకాయిలు చెల్లించి కొనసాగించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థి సంఘం జిల్లా నాయకులు పల్లా సురేష్, ట్రైబల్ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఇంటికుప్పల రామకృష్ణ , ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సి, ఎస్టి అత్యాచార నిరోధక కేసుల్లో రాజకీయ జోక్యం వద్దు

**అమరావతి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** ఎస్సి, ఎస్టి అత్యాచార నిరోధక కేసుల్లో రాజకీయ జోక్యం నివారించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని, దాడి జరిగిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి లోకనాథం డిమాండ్ చేశారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో ఎస్సి, ఎస్టి అత్యాచార బాధితులతో సంఘం సహాయ కార్యదర్శి ఎండి ఆనంద్‌బాబు అధ్యక్షతన విజయవాడ ధర్నా చౌక్‌లో గురువారం ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ.. ఎస్సి, ఎస్టిలపై దాడులు పెరుగుతున్నాయని, నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. ముద్దాయిలను కాపాడేందుకు ఉన్న ఆతృత బాధితులకు రక్షణ కల్పించడంలో లేదని తెలిపారు. ఎస్సి, ఎస్టి అత్యాచార కేసులపై రాష్ట్ర హై కోర్టు ఇచ్చిన తీర్పు సరైంది కాదని, తీర్పును వెనక్కి తీసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 16 నెలలవుతున్నా ముఖ్యమంత్రి దళిత సమస్యలపై మాట్లాడపోవడం విచారకరమన్నారు. మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనే దళితులపై దాడులు జరుగుతుంటే పట్టించుకోవడం లేదని వాపోయారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ.. ఎస్సి, ఎస్టి అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల్లో పాలకుల జోక్యం అధికంగా ఉండటంతో బాధితులకు న్యాయం జరగడం లేదన్నారు.

ఈ ఘటనల్లో అసలైన నింధుతులను మినహాయించి, ఇతరులపై కేసులు నమోదు చేస్తున్నారని చెప్పారు. ఈ కేసులను డిఎస్పి స్థాయి అధికారి విచారణ చేయాల్సి ఉండగా, అలా జరగడం లేదన్నారు. ప్రతి మూడు మాసాలకు వివిధ స్థాయిల్లో మానిటరింగ్ కమిటీల సమావేశం జరగాల్సి ఉన్నా, సమావేశాలు నిర్వహించడం లేదని తెలిపారు. ఈ కేసులకు సంబంధించి అనేక సమస్యలను బాధితులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఎపి రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు మాట్లాడుతూ.. సమాజంలో దళిత, గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, సమస్యలపై పోరాటం చేస్తున్న బాధితులతో పాటు కలిసి పోరాడేందుకు రైతు సంఘం సిద్ధంగా ఉందన్నారు. దళిత బహుజన ఫ్రెంట్ నాయకులు కొరివి వినిరు కుమార్ మాట్లాడుతూ..దేశంలో 100 కేసులు నమోదైతే 4 కేసుల్లో మాత్రమే నిందితులకు శిక్ష పడుతోందని, దళితులు సంఘటితమై పోరాటాలు చేయాలని కోరారు.

## వైసిపిలో చేరిన బిజెపి, టిడిపి నాయకులు

**అమరావతి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో గురువారం పలువురు వైసిపిలో చేరారు. వారికి పార్టీ కండువాకప్పి జగన్ ఆహ్వానించారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కర్నూలు కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రాంపులయ్యయాదవ్, టిడిపి కార్పొరేటర్ మోనికారెడ్డి, నరసింహులు యాదవ్, లోక్‌నాథ్‌యాదవ్, రైల్వేబోర్డు మాజీ మెంబర్ ప్రదీప్ వెంకటేష్ యాదవ్, షబ్బీర్ అహ్మద్ ఫైరోజ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎస్‌వి మోహన్‌రెడ్డి, గంగుల ప్రభాకరరెడ్డి, అహ్మద్ ఆలీఖాన్ పాల్గన్నారు. పనిగోరంత, ప్రచారం కొండంత అన్నట్లుగా ప్రభుత్వ తీరు ఉందని ప్రభుత్వ మాజీ సలహాదారు నలమారు చంద్రశేఖరరెడ్డి తెలిపారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మెగా డిఎస్‌పి పేరుతో ప్రభుత్వం వంచన చేస్తోందని, ఇప్పుడు ఆర్భాటంగా అపాయింట్‌మెంట్ లెటర్స్ ఇస్తోందని విమర్శించారు. డిఎస్‌సి నిర్వహణలోనూ అవకతవకలు జరిగాయని పేర్కొన్నారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలోనూ ప్రభుత్వం వైఫల్యం చెందిందని చెప్పారు. మధ్యంతర భృతి, పిఆర్‌సి ఊసులేదని, డిఏ ఏరియర్స్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ లేవని చెప్పారు. సొంత ప్రయోజనాల కోసమే ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలని చూస్తున్నారని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ అన్నారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు.

# మన ఊరును బాగు చేసుకుందాం : కలెక్టర్

**విజయనగరం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** కనీసం రోజుకో గంటపాటైనా సేవ చేయడం ద్వారా మన ఊరును బాగుచేసుకుందామని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛత హై సేవ కార్యక్రమాన్ని కలెక్టరేట్లో గురు వారం ప్రారంభించారు. ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ విజయనగరం సాధించేందుకు కృషి చేద్దామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 12 మంది మున్సిపల్ పారిశుధ్య కార్మికులను సన్మానించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వచ్ఛత హై సేవ కార్యక్రమంలో భాగంగా ఏక్‌దిన్, ఏక్ గంటా, ఏక్ సాథ్ నినాదంతో ముందడుగు వేయాలని కోరారు. మన ఇంటితోపాటు పరిసరాల పరిశుభ్రత కూడా ఎంతో ముఖ్యమన్నారు. దీనివల్ల పరిసరాలు శుభ్రంగా ఉండటంతోపాటు, పర్యావరణ పరిరక్షణ, వివిధ రకాల వ్యాధుల నివారణకు దోహదపడుతుందని సూచించారు. అందువల్ల ప్రతీఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములుకావాలని కోరారు. మన ఊరు బాగుండాలంటే అందుకు మనమే ముందుడగు వేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ పి.నల్లనయ్య మాట్లాడుతూ, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతీరోజు ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరిస్తున్నామని,



అయినప్పటికీ కొంతమంది చెత్తను పారిశుధ్య కార్మికులకు ఇవ్వకుండా,కాలవల్లోను, రోడ్ల పక్కన వేసేస్తున్నారని చెప్పారు. ఈ అలవాటును మానుకోవాలని, కార్మికులు ఇంటివద్దకు వచ్చినప్పుడే చెత్తను అందజేయాలని సూచించారు. మన విజయనగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతీఒక్కరూ తమవంతు సహకారాన్ని అందజేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జెసి సేథుమాధవన్, డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, సిపిఓ పి.బాలాజీ, ఇతర అధికారులు, పలువురు నాయకులు, వివిధ శాఖల సిబ్బంది, మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు . జలవనరుల శాఖ ద్వారా రిపేర్, రెనోవేషన్, రెస్టొరేషన్ (ఆర్ఆర్ఆర్) కింద రూ.56 కోట్ల అంచనాతో 102 చెరువుల అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ రామసుందర్‌రెడ్డి తెలిపారు. గురు వారం కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీటివనరుల పునరుద్ధరణ , పరిరక్షణ, , ఆక్రమణల నుండి రక్షించడం, తాగునీటి లభ్యతను పెంచడం , భూగర్భ జలాల రీచార్జ్ కు ఉద్దేశించిన ఈ పథకం అమలుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించనున్నాయని తెలిపారు. జిల్లాలో 7900 చెరువులు ఉండగా, వాటిలో కేవలం 102 చేరువులకే ప్రతిపాదనలు పంపడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలాల వారీగా నున్న చెరువులను పరిశీలించి ఈ నిబంధనల కిందకు వచ్చే వాటిని గుర్తించి మరిన్ని ఎక్కువ చెరువుల అభివృద్ధికి కృషి చేయాలని జలవనరుల శాఖ అధికారులకు ఆదేశించారు. ఆర్ ఆర్ ఆర్ నిబంధనల లోనికి రాని చెరువులు ఏ కారణంగా ఈ పరిధిలోకి రాలేదో కారణాలను కూడా వివరించాలని తెలిపారు. వారానికల్లా మరో 500 చెరువులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. సమావేశంలో జలవనరుల శాఖ ఇఇ రమణ, పెద్దగెడ్డ రిజర్వాయర్ ఇఇ పదీప్, డిఇలు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA






# దొంగ ఓట్లు తొలగించటంలో ఈసీ నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

**విశాఖపట్నం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** దొంగఓట్ల తొలగించడంలో ఎలక్షన్ కమిషన్ నిర్లక్ష్యవైఖరి విడనాడాలని కాంగ్రెస్ పార్టీ విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కె.వి.సూర్యనారాయణ అన్నారు. పీసీసీ అధ్యక్షురాలు షర్మిళ ఆదేశాలమేరకు గురువారం దక్షిణ నియోజకవర్గంలో ర్యాలీ నిర్వహించారు. బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ రెండూ ఓటర్లను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. గత ఎన్నికల్లో కూటమికే ఓటు పడేలా మిషన్లను సెట్ చేసారని ఆరోపించారు. జి.వి.వి.ఎస్ కమలాకర్ మాట్లాడుతూ 29,30,36,37 వార్డ్స్ లో మాట్లాడుతూ రాష్ట్రంలో దొంగఓట్లు ఎక్కువగా ఉన్నాయన్నారు. 2019లో వైసీపీకి, 2024లో టీడీపీ జనసేన బీజేపీకి వచ్చిన సీట్లును బట్టే అర్ధం అవుతుందన్నారు. ఎస్సీ సెల్ మాజీ ఛైర్మన్ కస్తూరి వెంకటరావు , మైనార్టీ ఛైర్మన్ బాషా వార్డు అధ్యక్షులు సత్యన్నారాయణ, కాకర అప్పారావు, ఈశ్వరరావు, ప్రసాద్, సేవాదళ్ చెన్నా అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



# ఎంపిపి, వైస్ ఎంపిపిలపై అవిశ్వాస తీర్మానం



**బొబ్బిలి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** బాడంగి ఎంపిపి భోగి గౌరి, వైస్ ఎంపిపి బొమ్మినాయుని రమేష్ పై టిడిపి ఎంపిటిసిలు అవిశ్వాస తీర్మానం పెట్టారు. అవిశ్వాస తీర్మానం కాపీని గురువారం ఆర్‌డిఒ రామ్మోహనరావుకు టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవి, ఎంపిటిసిలు అందించారు. బాడంగి మండలంలో 14 ఎంపిటిసిలకు గాను 7 స్థానాల్లో వైసిపి, మరో 7 స్థానాల్లో టిడిపి సభ్యులు విజయం సాధించారు. సమానంగా ఎంపిటిసిలు రావడంతో గతంలో లాటరీ పద్ధతిలో ఎంపిపిని, ఒక వైస్ ఎంపిపిని వైసిపి, మరో వైస్ ఎంపిపిని టిడిపి కైవసం చేసుకున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ముందు కోడూరు-2 ఎంపిటిసి మరిపి శ్రీదేవి వైసిపిని వీడి టిడిపిలో చేరగా రెండు రోజుల క్రితం గూడెపువలస ఎంపిటిసి పూడి సింహచలం వైసిపిని వీటి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. దీంతో టిడిపి బలం 9 మందికి చేరింది. దీంతో ఎంపిపి భోగి గౌరి, వైస్ ఎంపిపి బొమ్మినాయుని రమేష్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టారు. ఎంపిపిగా యజ్జల లక్ష్మిబాడంగి ఎంపిపి స్థానం ఎస్‌సి రిజర్వేషన్ కావడంతో టిడిపి ఎంపిటిసి యజ్జల లక్ష్మికు ఎంపిపి పదవి వరించనుంది. టిడిపిలో దీర్ఘకాలికంగా పని చేస్తున్న లక్ష్మి బొత్సవానివలస ఎంపిటిసిగా విజయం సాధించారు. సర్పంచ్'గా, ఎంపిటిసిగా పని చేశారు. టిడిపిలో ఎస్‌సి ఎంపిటిసి ఆమె ఒక్కరు మాత్రమే ఉండడంతో ఆమెను ఎంపిపిగా ఎన్నుకోనున్నారు. వైస్ ఎంపిపి రేసులో పాలవలస గౌరుబాడంగి వైస్ ఎంపిపి రేసులో గజారాయునివలస ఎంపిటిసి పాలవలస గౌరు రేసులో వున్నారు. వైస్ ఎంపిపి పదవి తనకు కేటాయించాలని ఇప్పటికే గౌరు టిడిపి పెద్దలను కలిసి కోరినట్లు చర్చ జరుగుతుంది. టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీలో ఉంటున్నారు. వైసిపి హయాంలో టిడిపిని వీడి వైసిపిలో చేరాలని ఎన్ని బెదిరింపులు చేసిన భయపడకుండా టిడిపిలో ఉన్నారు. గతంలో ఎంపిపి ఎన్నికలో వైసిపికు మద్దతు ఇస్తే వైస్ ఎంపిపి ఇస్తామని చెప్పినప్పటికీ ఆయన పార్టీ మారలేదు. ఇప్పుడు టిడిపికి అవకాశం రావడంతో తనకు వైస్ ఎంపిపి ఇవ్వాలని గౌరు కోరుతున్నారు.

# పరిసరాల పరిశుభ్రత అవసరం



**నెల్లిమర్ల ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** పరిసరాలు పరిశుభ్రత అవసరమని నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని అన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం నగర పంచాయతీ కార్యాలయం నుంచి రామతీర్థం జంక్షన్ వరకు ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రామతీర్థం జంక్షన్‌లో మానవ హారం చేసి స్వచ్ఛత పరిశుభ్రత కోసం ఒక గంట కేటాయించాలని స్వచ్ఛ శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనరు టి. జయరాం, వార్డు కౌన్సిలర్లు అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, నాయకులు లెంక అప్పలనాయుడు, అప్పికొండ, నగర పంచాయతీ, మెప్మా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ ప్రాంగణంలో శ్రమదానంమండల పరిషత్ ప్రాంగణంలో ఎంపిడిఒ కె.రామకృష్ణరాజు ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం శ్రమదానం చేశారు. పిచ్చి మొక్కలు, వ్యర్థలాను తొలగించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఎఒ పి.సుదర్శనం, డిప్యూటీ ఎంపిడిఒ కె.శంకర జగన్నాథ్, ఎపిఎం సురేష్ పాల్గొన్నారు. బొబ్బిలి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్ బాబు కోరారు. పట్టణంలోని గురువారం ఏక్ దిన్ - ఏక్ సాత్ - ఏక్ గంట కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ శరత్, కమిషనర్ రామలక్ష్మి, కౌన్సిలర్లు, అధికారులు చీపుర్లు పట్టి రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జిను, పరిసరాలను శుభ్రం చేశారు. రోడ్లు, కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.రేగిడి: స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం వైస్ ఎంపిపిలు టంకాల అచ్చెన్నాయుడు, వావిలపల్లి జగన్మోహరావు చీపుర్లు పట్టి పరిశుభ్రం చేశారు. గ్రీన్ అంబాసిడర్లకు సాలు వాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి జగన్నాథరావు, మండల కోఆర్డినేటర్ సిహెచ్ పద్మ, ఎపిఒ హరినాథ్, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. గజపతినగరం: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. మండల కేంద్రంలో బజారు జంక్షన్‌లో ఎంపిడిఒ బి.కళ్యాణి ఆధ్వర్యంలో రోడ్లపై చెత్తను సేకరిస్తూ, రోడ్లను శుభ్రం చేస్తూ స్థానిక వ్యాపారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ పివివి గోపాల రాజు, డిప్యూటీ ఎంపిడిఒ సిహెచ్. సుగుణాకర్‌రావు, ఎపిఒ కృష్ణవేణి, ఎంఇఒ విమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రూ.56కోట్లతో 102 చెరువుల అభివృద్ధి



**విజయనగరం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** జలవనరుల శాఖ ద్వారా రిపేర్, రెనోవేషణ్, రెస్టొరేషన్ (ఆర్ఆర్ఆర్) కింద రూ.56 కోట్ల అంచనాతో 102 చెరువుల అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ రామసుందర్‌రెడ్డి తెలిపారు. గురు వారం కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీటివనరుల పునరుద్ధరణ , పరిరక్షణ, , ఆక్రమణల నుండి రక్షించడం, తాగునీటి లభ్యతను పెంచడం , భూగర్భ జలాల రీచార్జ్ కు ఉద్దేశించిన ఈ పథకం అమలుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించనున్నాయని తెలిపారు. జిల్లాలో 7900 చెరువులు ఉండగా, వాటిలో కేవలం 102 చేరువులకే ప్రతిపాదనలు పంపడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలాల వారీగా నున్న చెరువులను పరిశీలించి ఈ నిబంధనల కిందకు వచ్చే వాటిని గుర్తించి మరిన్ని ఎక్కువ చెరువుల అభివృద్ధికి కృషి చేయాలని జలవనరుల శాఖ అధికారులకు ఆదేశించారు. ఆర్ ఆర్ ఆర్ నిబంధనల లోనికి రాని చెరువులు ఏ కారణంగా ఈ పరిధిలోకి రాలేదో కారణాలను కూడా వివరించాలని తెలిపారు. వారానికల్లా మరో 500 చెరువులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. సమావేశంలో జలవనరుల శాఖ ఇఇ రమణ, పెద్దగెడ్డ రిజర్వాయర్ ఇఇ పదీప్, డిఇలు పాల్గొన్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మెంటాడ, దత్తిరాజేరు మండలాల్లో నిర్మితమవుతున్న గిరిజన యూనివర్సిటీ పనులపై తమ ఛాంబర్లో గురువారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. పనుల స్థితిగతులను ఆరా తీశారు. సుమారు 1.3 కిలోమీటర్ల మేర ప్రతిపాదించిన యూనివర్సిటీ అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఉన్న విద్యుత్ హైటెన్షన్ వైర్లు, గేటు ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభాలను వెలుపలికి జరిపేందుకు చర్యలు ప్రారంభించాలని, విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులకు లేఖ రాయాలని సూచించారు. తాగునీటిని సరఫరా చేసే నిర్మాణాలన్నీ పూర్తి అయ్యాయని, పంప్‌హౌస్‌లకు విద్యుత్ సరఫరా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇతర నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో ఎపిఈపిడిసిఎల్ ఎస్‌ఇ లక్ష్మణరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఒ కవిత, ఆర్ అండ్‌బి ఎస్‌ఒ కాంతిమతి, బొబ్బిలి ఆర్‌డిఒ రామ్మోహన్, ట్రాన్స్‌కో ఇఇ శ్రీచరణ్, డి-సెక్షన్ సూపరింటిండెంట్ టి.గోవింద, ఆయా మండలాల తాహాశీల్దార్లు, యూనివర్సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వెంటాడుతున్న యూరియా కొరత

**చీపురుపల్లి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** ఖరీఫ్ సీజన్ ఈ నెలాఖరుతో ముగుస్తున్నప్పటికీ యూరియా కొరత రైతులను వెంటాడుతూనే ఉంది. వేసిన వరి పంట పొట్ట దశకు చేరింది. అయినప్పటికీ రైతులకు అవసరమైన యూరియా అందక పోవడంతో ఆందోళన చెందుతున్నారు. తమకు పలుక బడి ఉన్న చోటల్లా అప్పులు చేసి వరి పంటను వేసామని అయితే ఆ పంటకు అందించాల్సిన యూరియా తగినంత అందక పోవడంతో తాము నష్టపోతామేమోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడుతున్నాయి వాతావరణం వరి పంటకు అనుకూలంగా ఉన్నప్పటికీ యూరియా సకాలంలో వేయకపోతే నష్టపోతామే మోనని రైతుల చెబుతున్నారు. యూరియా కోసం ఈ నెల 16, 17, 18, 19 తేదీలలో రైతులకు స్లిప్పులు ఇచ్చినప్పటికీ వారం రోజుల అవుతన్నా వారిక యూరియా అందడం లేదంటూ రైతులు వాపోతున్నారు. మండలంలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వరి పంటను 2,604 హెక్టార్లలో రైతులు వేశారు. మరో 1350 హెక్టార్లలో మొక్కజొన్న పంటను



పండిస్తున్నారు. దీనికి సంబంధించి 1093 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ప్రారంభం నాటి నుండి ఇప్పటి వరకు రైతు సేవా కేంద్రాలకు 282 మెట్రిక్ టన్నులు, పిఎసియస్‌లకు 168 మెట్రిక్ టన్నులతో పాటు ప్రైవేటు డీలర్లకు 533 మెట్రిక్ టన్నులు వెరసి 983 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే రైతులకు అధికారులు అందజేశారు. ఇంకా 110 మెట్రిక్ టన్నుల యూరియా ప్రభుత్వం నుండి రావాల్సి ఉంది. అయితే ఖరీఫ్ సీజన్ ఈ నెలాఖరు నాటికి పూర్తి కానుండటంతో యూరియా కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికైనా రైతులకు యూరియా ఇచ్చి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. వాడవలసిన దానికంటే రైతులు ఎక్కువ మొత్తంలో ఎరువులు వాడడం వల్లనే యూరియా కొరత వచ్చింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుండి ఇప్పటి వరకు 983 మెట్రిక్ టన్నుల యూరియాని రైతులకు అందజేశాం. ఇంకా అవసరమైతే రైతులకు యూరియా అందిస్తాం.

# ఇ-క్రాప్ నమోదుపై నీలినీడలు



**కొమరాడ ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నాలుగు నెలలవుతోంది. మరో 30 రోజుల్లో సీజన్ ముగుస్తోంది. ఇప్పటికే భారీ వర్షాలతో కొన్ని పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. మరో వైపు ముందస్తు సాగు చేసిన పంటలు పలు ప్రాంతాల్లో కోతకు వస్తున్నాయి. అయినా రైతులకు అన్ని విధాలుగా ఉపయోగపడే ఇ-క్రాప్ నమోదుపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఇప్పటి వరకు జిల్లాలో ఇ-క్రాప్ నమోదు 53 శాతం కూడా దాటలేదు. దీంతో ఖరీఫ్‌లో పంటలు సాగుచేసిన రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఏర్పడింది. పంట నమోదు కాకపోవడంతో విపత్తుల సమయంలో పరిహారం, పంట అమ్మకాల సమయంలో ఇబ్బందులు తప్పవని ఆందోళన చెందుతున్నారు. పంటలతో సంబంధం లేకుండా ప్రతి ఎకరా భూమిని సర్వే నంబర్ల ఆధారంగా వివరాలు కచ్చితంగా నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జిల్లా వ్యాప్తంగా గత ఏడాది 3,09,671 ఎకరాల భూమి ఇ-క్రాప్ నమోదు చేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌కు ఇప్పటి వరకు 1,60,436 ఎకరాలకు మాత్రమే పంట నమోదు పూర్తయింది. ఇంకా 48 శాతానికి పైగా ల్యాండ్ పార్శిళ్లకు ఇ-క్రాప్ నమోదు కావల్సి ఉంది. ఈ నెల 30వ తేదీలోపు ఇ-క్రాప్ నమోదు గడువు పూర్తి కానుంది. దీంతో వ్యవసాయశాఖ సిబ్బంది లక్ష్యానికి చేరుకునేందుకు మల్లగుల్లాలు పడుతుండగా గడువులోపు పంట నమోదు కాకుంటే తమ పరిస్థితి ఏమిటని రైతులు ఆందోళన చెందుతున్నారు. శాఖల మధ్య సమన్వయ లోపం పంటల నమోదు రెవెన్యూ, వ్యవసాయ శాఖలు సంయుక్తంగా పూర్తి చేయాల్సి ఉంది. రైతులతో కలిసి పంట పొలాలకు వెళ్లి అక్కడ సాగులో ఉన్న పంట వివరాలు, 4 నంబర్ ఆన్‌లైన్లో నమోదు చేసి పూర్తిగా ధ్రువీకరణ చేసిన తరువాతే ఇ- క్రాప్ పూర్తి చేయాలి. కానీ రెండు శాఖల మధ్య సమన్వయం లోపించింది. రెవెన్యూ సిబ్బంది ఈ ప్రక్రియకు పూర్తిగా దూరంగా ఉంటున్నారు. విఎఎలకు రైతుల భూములపై అవగాహన లేకపోవడం, విఆర్‌ఒలు సహకరించకపోవడంతో ఇ-క్రాప్ మందకొడిగా సాగుతోందని తెలిసింది. దీనికితోడు విఎఎల బదిలీల నేపథ్యంలో చాలా మంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేకపోవడం గమనార్హం. అక్కడక్కడా కొందరు వ్యవసాయ సిబ్బంది మాత్రమే ప్రక్రియను మమా అనిపిస్తున్నారు. దీంతో ఇ-క్రాప్ నమోదులో స్పష్టత ఎంత వరకూ..? అన్నది ప్రశ్నార్థకంగా మారింది.నిర్లక్ష్యం తీరిది.. మారిన నిబంధనల ప్రకారం ఈ సారి సర్వే నంబర్ల వారీగా జియో మ్యాపింగ్ చేసి, ఫొటో తీసి అప్‌లోడ్ చేయాలి. ఈ తతంగం క్షేత్రస్థాయిలో పూర్తికావడానికి ఎక్కువ సమయం పడుతోంది. సాంకేతిక సమస్యలతో ముందుకు సాగడం లేదు. యూరియా కోసం రైతులు పంపిణీ కేంద్రాల వద్ద పడిగాపులు కాపుస్తుండటంతో పంపిణీ చేసేందుకు సిబ్బంది అక్కడే ఉండటం పంట నమోదుపై దృష్టి పెట్టలేక పోతున్నారు. భూములు సర్వే జరిగిన గ్రామాల్లో ఎల్‌పి నంబర్లకు వ్యవసాయశాఖ సిబ్బంది దగ్గరున్న సర్వే నంబర్లకు సరిపోక పోవడంతో సమస్య ఎదురవుతోంది.బయోమెట్రిక్ పడని రైతులకు ఐరీస్ చేయడానికి సిగల్స్ సమస్య సాంకేతిక సమస్య సిబ్బందిని వేధిస్తోంది. వెబ్‌ల్యాండ్ నుంచి ప్రభుత్వ భూమి లేదా అభ్యంతరకర సర్వే ఖాతా నంబర్లు డౌన్లోడ్ అయితే వ్యవసాయేతర భూమిగా పరిగణించి నమోదు చేయాల్సి ఉంది. వెబ్‌ల్యాండ్, అటవీ భూముల్లో పంటలు ఉన్నా, లేకపోయినా ఫీల్డ్ సర్వే చేయాలి. బీడు భూములను ఐదేళ్లకు పైగా సాగు చేయనివి, 1-5 ఏళ్ల మధ్య చేయనివి, ఈ ఏడాది మాత్రమే చేయనివిగా విడదీసి చేయాల్సి ఉంది. జిల్లాలో ఇదీ పరిస్థితి పార్వతీపురం మన్యం జిల్లాలో 289 గ్రామ రైతు సేవా కేంద్రాల్లో 71194 మంది రైతులు పంటలు సాగు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఖరీఫ్ సీజన్‌కు 52 శాతం మాత్రమే ఇ-క్రాప్ నమోదైంది. నియోజకవర్గాల వారీగా ఇ-క్రాప్ నమోదును పరిశీలిస్తే పార్వతీపురం ఆర్‌ఎస్‌కెలు రైతులు ఇ-క్రాప్ మొత్తం నమోదుపార్వతీపురం 63 24,684 55 శాతంకురుపాం 100 23,966 52 శాతంసాలూరు 58 14,838 67 శాతంపాలకొండ 68 17,706 36 శాతం




## అప్పుఘర్ లో ఏక్ దిన్, ఏక్ గంటా స్వచ్ఛతా కార్యక్రమం





**విశాఖపట్నం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు, సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు స్వచ్ఛోత్సవ కార్యక్రమంలో భాగంగా ఏక్ దిన్, ఏక్ సాథ్, ఏక్ గంట కార్యక్రమాన్ని నగరమేయర్ పాటించారు. గురువారం అప్పుఘర్ జంక్షన్ వద్ద కార్పొరేటర్లు, జీవీఎంసీ అధికారులు, పారిశుధ్య కార్మికులుతో కలిసి మేయర్ పీలా శ్రీనివాసరావు రహదారులను శుభ్రంచేసారు. చీపురుతో రోడ్లను శుభ్రం చేసారు. ఈ సంధర్భంగా మేయర్ శ్రీనివాసరావుమాట్లాడుతూ “ఏక్ దిన్ - ఏక్ సాథ్ - ఏక్ గంట” కార్యక్రమంలో మనందరం ఒకచోట చేరి రోడ్లను పరిశుభ్రం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇలాగే ఎవరి పరిసరాలను వారే శుభ్రం చేసుకోవాలన్నారు. శుభ్రత అనేది ప్రభుత్వ పనిమాత్రమేకాదు - ప్రతి పౌరుడి బాధ్యత. అందరూ కలిసి చేస్తేనే ఒక శుభ్రమైన విశాఖ నగరంను, ఆరోగ్యకరమైన భారతదేశాన్ని నిర్మించగలమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గొలగాని మంగవేణి, సీఎంఓహెచ్ నరేష్, అడిషనల్ కమిషనర్ రమణమూర్తి, జోనల్ కమిషనర్ శివప్రసాద్, జీవీఎంసీ అధికారులు, పారిశుధ్య కార్మికులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.